Regd. No. H. 18. విడి ప్రతి 30 పైసలు శుక్రవారం 17-11-72

'ఆల్‌విటాల్'

నరముల పటుత్వము, రక్తపుష్టి, శీఘ్రశక్తి కలిగించు నూతన టెజన్సు టానంగుడు.

220 మి. లీ. రూ. 6-90 లు

450 మి. లీ. రూ. 10-90 లు

అన్ని మందుల షాపులలోను దొరకును.

☞ కోరినవారికి కేటలాగు ఉచితం.

వి. యన్. ఫార్మా,

రాయాజీవీధి - నెల్లూరు.

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 44 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 46

"OLUCEM"

(ఓలూసెమ్)

వాటర్‌ప్రూఫ్ సిమెంటు పెయింటు

మీ ఇంటిగోడలకు రంగు రంగుల ఓలూసెమ్ వేయండి అందంగానూ వుంటుంది. గోడలోనికి చెమ్మను చేర నివ్వదు. తయారుచేయువారు:

శోధన్ పెయింట్సు

శోధన్ నగర్

నెల్లూరు-3. ఫోను: 506.

పంటికి రుచి, కంటికి శుచి;

ఇంటి వంటలోనే వుందామంచి!

ఆ స్థాయిని మించి,

మీ ఇంటి వంటను మరపించి,

మీకు సంతృప్తినందించి,

మీ ఆదరంపొందడానికి చేస్తున్న

ప్రయత్నంతో ఇదొక ముందడుగు!

చెయ్యితిరిగిన వంటవాళ్ళు

మర్యాద ఎరిగిన వడ్డెనదారులు

మీకు తృప్తి కలిగించడమే

తమవృత్తి అనిభావించే నిర్వాహకులు:

—వీరి సమష్టికృషిఫలితమే...

ఫోన్: 100

అజంత

మాంసాహార భోజన హొటల్

ట్రంకురోడ్డు-నెల్లూరు.

ప్రారంభోత్సవం

22-11-72

విజయీభవ!

నెల్లూరులో వన్నెకెక్కిన

'అజంత'

మాంసాహార భోజనశాలగా

ప్రారంభంకానున్న సంతోషసమయంలో

మా హార్దిక శుభాకాంక్షలు

తెలియజేస్తున్నాము. విజయీభవ!

హొటల్ స్వప్న

(మాంసాహార భోజనశాల)

జొన్నలగడ్డవారివీధి — నెల్లూరు.

ఫోన్ : 888

అభినందనలు

మాంసాహార భోజన హోటల్‌గా

ప్రారంభమవుతున్న

'అజంత'ను

హృదయపూర్వకంగా

అభినందిస్తున్నాము

బితా నరసింహులు శెట్టి

(ఫలసరకుల వ్యాపారం)

స్టోన్‌హవుస్‌పేట - నెల్లూరు.

శుభాకాంక్షలు

నూత్నరూపంలో, వినూత్న

పద్ధతులతో ప్రారంభమవుతున్న

మాంసాహార హోటల్

'అజంత'కు

మా శుభాకాంక్షలు

వల్లపూడి రంగనాథ శెట్టి

&

కూర్మా బలరామయ్య

న్యూ కంపెనీ

బియ్యం వ్యాపారం—నెల్లూరు.

జయహో 'అజంత'!

నెల్లూరులో మాంసాహార భోజనశాలగా

అధునాతనంగా ప్రారంభమవుతున్న

మా సోదరి "అజంత"కు

స్వాగతం చెప్తున్నాము

ఉజ్జ్వల భవిష్యత్తుకు

శుభాకాంక్ష లందజేస్తున్నాము.

హోటల్ ద్వారక

(మాంసాహార భోజనహొటల్)

చిత్తూరు.

# పెన్నా డెల్టా అభివృద్ధి
## —రైతులు సూచనలుకూడా చేయలేరా?

పెన్నా డెల్టా అభివృద్ధిని గూర్చి సూచనలు పంపవలసిందిగా ఎగ్రికల్చరిస్ట్ సంఘ నీరు నెల్లూరు జిల్లా అభ్యుదయ రైతుసంఘం కార్యదర్శికి వ్రాశారట. కార్యదర్శిగారు రైతుల నుండి సూచనలు కోరుతూ పత్రికా ప్రకటన చేశారు. రెండువారాలు ప్రకటిస్తే ఇద్దరినుండి మాత్రమే జాబులొచ్చాయట. ఇంకెవ్వరూ వ్రాయలేదట. ఏమిటయ్యా మన రైతులు అని నిరుత్సాహంతో అడుగుతారు ఆ కార్యదర్శి!

రైతులు చైతన్యరహిత వర్గమని ఆ కార్యదర్శికి ఇప్పుడే తెలిసినట్లుంది! రైతుకు స్వంతం తప్ప సంఘం పనికిరాదు. సంఘమంటే అభ్యుదయ రైతు సంఘం కాదు! రైతువర్గ శ్రేయస్సు! కష్టంకలిగినా, నష్టం కలుగుతున్నా కిమ్మనకుండా భరించే దప్పు స్వభావం రైతుది. చేతులు నలుపుకుంటూ, ఒకర్నాశ్రయించడం తప్ప సంఘటితంగా పనులు చక్కబెట్టుకుందామనే ఆలోచన లేని ఆత్మాభిమాన శూన్యులు రైతులు. రైతులలో వర్గ చైతన్యమేవుంటే, సంఘ శ్రేయోదృక్పథమే వుంటే అతని పరిస్థితి ఎంతో బాగుండును; తాను శాసించగలిగిన స్థితిలో వుండి వుండును. దొంగ చాటుగా తనకు ఒక తడికెస్తే చాలు; తక్కినవారు ఎంత అల్లాడినా, అల్లాడించవలసినా అతనికి పట్టదు. రహస్యంగా తనకు ఒక యూరియా బస్తాఇస్తే చాలు; బ్లాక్ మార్కెట్లు, దుర్వినియోగాలు అతనికి కనపడవు. లెవీలు గిలీలవంటి నిర్బంధాలొచ్చినప్పుడు, కరణం కాళ్ళుపట్టుకొని

### మా కర్షక విలేఖరి

పంట లేదనో, వచ్చిన అధికారులో ఏదైనాపెట్టి నిల్వ లేదనో వ్రాయించుకోవడం తప్ప; తనకు అపకారిగావున్న దానిని ప్రతిఘటిద్దామనే తలంపే అతనికి రాదు. పార్టీలను, రాజకీయాలను గుడ్డిగా అనుసరించడం తప్ప, తనకు శ్రేయోదాయకమైనదేదో ఆలోచించడం అలవాటులేదు. ఒక్కమాటలో చెప్పాలంటే వ్యక్తిత్వంలేనివాడు రైతు. తన చావు మందు తినడానికికూడా తయారయ్యే వాడు రైతు. రైతులు అటువంటివారు కాకుంటే భూమికి పరిమితి విధిస్తుంటే, నోరుమూసుకొని వుంటారా? శిస్తులైనా ఆ పోషకశిస్తులతో కలసి తైకొడతారా? అందుకే రైతు గతి ఎప్పుడూ దుర్గతేనని చెప్పవచ్చు. అటువంటి రైతులు పెన్నా డెల్టా అభివృద్ధి విషయంలో పత్రికా ప్రకటనకు సూచనలు చేయలేదని అభ్యుదయ రైతుసంఘం కార్యదర్శి ఆయాసపడటం అనవసరమే ననిపిస్తుంది.

ఒక సభలో శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డిగారన్న మాటలు నాకు అప్పుడప్పుడు జ్ఞాపకానికొస్తుంటాయి. కలిగిరి ఏర్యాయలు ఎండిపోయి, పెన్నలో చుక్కనీరు లేకుండా, నారుమేతలు కల్పిపోయినప్పుడు తప్ప రైతులకు పోషకుల జ్ఞాపకం రాదని, వాళ్ళ సభకురారని అన్నాడాయన. ఎంతో అనుభవంతో; రైతులతో యేగి విసిగివేసారి అన్నమాటలు అవి. పిచ్చివాడివలె రైతు రైతు అనికలవరించి జీవితాన్ని ధారపోసిన ఆచార్య రంగాను రైతులు విడిచేశారు? అటువంటి సామ్యాన్యాలు అభ్యుదయ రైతు సంఘం కార్యదర్శికి అప్పుడప్పుడు

—తరువాయి 10 వ పేజీలో

### మనదేశంలోనే తయారైంది
# ఆసియాలోనే పెద్దదైన విత్తనాల యంత్రం

న్యూఢిల్లీలోని భారత వ్యవసాయ పరిశోధనాసంస్థ ఆవరణలో ఆసియాఖండములోనే అంతటికీ పెద్దదైన విత్తనాల ప్రాసెసింగ్ యంత్రం నెలకొల్పబడింది. ఈ యంత్రం రోజుకు సుమారు 12 టన్నుల విత్తనాలను ప్రాసెస్ చేయగలదు. ఈ యంత్రం పూర్తిగా మనదేశములో తయారైన వస్తువులతోనే నిర్మింపబడింది.

విత్తనాలను ఆరబెట్టుట, అనవసరమైన భాగములను తొలగించుట, శుభ్రము చేయుట, వర్గీకరించుట మొదలైనవాటిని ఒక క్రమపద్ధతిలో ఈ యంత్రము నిర్వర్తించుతుంది.

వేరువేరు పంటల విత్తనాలకు వేరువేరు ప్రత్యేక యంత్రములు అమర్చబడి వున్నాయి.

ఈ విత్తనములు చాలాకాలమువరకూ నిలవవుండుటకు అనువుగా రసాయనికముగా శుద్ధిచేయబడతాయి

కావలసిన బరువులతో తూచుట, సంచులలో నింపుట, కట్టుట, సీలు వేయుట స్వయంచాలిత యంత్రముద్వారా జరుగుతుంది. ప్రాసెస్ చేయబడిన లేక కొంతవరకు ప్రాసెస్ చేసిన విత్తనములను నిలువ చేయుటకు అదుప్రత్యేకమైన గాదులు ఏర్పాటు చేయబడినాయి.

విద్యుచ్ఛక్తితో నడుపబడే ఈ యంత్రపు వివిధ కార్యకలాపాలను ఒకే ఒక వ్యక్తి కంట్రోల్ రూమ్‌నుంచి కార్యం అయినా మీటలను నొక్కి నడిపించవచ్చును. అంతేకాక వేరువేరు పనులకు నిర్దేశింపబడిన భాగాలనుకూడా విడిగా పనిచేయించవచ్చును.

ఈ యంత్రముద్వారా రైతులకు స్వచ్ఛమైన మేలిరకపు విత్తనములు లభించగలవని ఆశించవచ్చును.

—(ఐ. సి. ఏ. ఆర్)




# జొన్న—
## మొవ్వు ఈగ నివారణ

జొన్న మొవ్వుఈగ నివారణకై జరిపిన పరిశోధనల ననుసరించి ఈ క్రింది పద్ధతుల ద్వారా జొన్నచేలకు నష్టము కలిగించే మొవ్వుఈగ నివారణకు తగిన చర్యలు తీసుకొనవచ్చును.

విత్తనములను ఆలస్యముగా చల్లి, ఖరీఫ్ పంటగా పండించే జొన్నపంటకు మొవ్వు ఈగ దాడివలన ఎక్కువగా నష్టము వుంటుంది. మామూలు రబీపంటగాను, తమిళనాడులో తొలకరి పంటగాను పండించే జొన్నపంటకుకూడా మొవ్వుఈగ దాడివలన నష్టముకలుగుతూంది. ఏడాదికి రెండు జొన్నపంటలను పండించే ప్రాంతములో ఈ నష్టము మరింత ఎక్కువగా వుంటుంది.

ఖరీఫ్‌పంటగా పండించే జొన్నకు సాధ్యమైనంత ముందుగా విత్తనములు చల్లినట్లయితే తొలకరి వర్షములు ప్రారంభించు నప్పటికి మొవ్వుఈగ దాడినుండి ఈ పంట తప్పించుకొనే అవకాశము వుంటుంది. కావలసిన దానికంటె ఎక్కువగా విత్తనములను చల్లి, విత్తనములు మొలకెత్తిన తరువాత పది, పన్నెండు రోజులలో మొవ్వు ఈగ దాడికి గురియైన నారుమొక్కలను పీకి నాశనము చేయుటవలన తక్కిన పంటకు నష్టము చాలాభాగము తగ్గుతుంది.

మొవ్వుఈగ సమస్య తీవ్రముగా వుంటే జొన్న విత్తనములను కార్బోఫ్యూరాన్‌తో శుద్ధిచేసి, ఉపయోగించాలి 100 భాగముల విత్తనములకు 5 భాగముల (3 జి) కార్బోఫ్యూరాన్ ను ఉపయోగించాలి. కార్బోఫ్యూరాన్ దొరకనప్పుడు ఒకమీటరు పొడవు గల మొక్కల వరుసకు 8 గ్రాముల 5 శాతము డైసల్ఫోటాన్ పలుకులనుగాని, 15 గ్రాముల 10 శాతము ఫోరేట్ పలుకులనుగాని ఉపయోగించాలి. పైన చెప్పినట్లు శుద్ధిచేయబడిన విత్తనములుకాని, తక్కిన మందులుకాని లభించనప్పుడు ఖరీఫ్ ఋతువు తొలిరోజులలో ఈ క్రింది పద్ధతిలో మందులను చల్లుట వలన కొంతవరకు మొవ్వు ఈగ దాడిని అరికట్టవచ్చును.

హెక్టారుకు 450 నుండి 500 లీటర్ల నీటిలో 2 కిలోగ్రాముల కార్బరిల్ (50 శాతము వెట్టబుల్ పౌడరు, లేక 1 లీటరు ఎండ్రిన్ (20 శాతము ఇ. సి.) లేక 875 మి. లీ. మిథైల్ డిమెటాన్ (25 శాతము

—తరువాయి 10 వ పేజీలో

# దిక్కులేని ఎల్.ఎం.బి.!

## రాపూరు డైరెక్టర్లబోర్డు రాజీనామాచేసి రెండు మాసాలైంది; ప్రజలు తిరిగిపోతున్నారు!

కొన్నివార్తలు దగ్గరున్నా వెంటనే తెలియవు; కొన్ని దూరమైనా క్షణంలో తెలుస్తాయి. రాపూరు వెనుకబడిన దనేది తెలుసు; కాని వార్తలలో కూడా వెనుకబడిం దని ఇప్పుడే తెలిసింది!

ఈవార్త విచిత్రమేకాదు; విడ్డూరం కూడా. ఉన్నపదవిని నిలుపుకోడానికి, లేని పదవిని సంపాయించుకోడానికి ఎన్నికూర్లయినా కడిచే రోజులివి; నీతినియమాలకు, మాన మర్యాదలకు తిలోదకాలిచ్చేరోజులు; కాళ్ళు పట్టుకొని క్రిందికి ద్రొబ్బేసినా, ఎగిరి దూకపట్టుకొని వ్రేలాడేరోజులు. అటువంటికాలంలో, భూమి తనఖాబ్యాంకి వంటి రాజకీయ ప్రాబల్యానికి కీలకమైన, పట్టుకొమ్మవంటిదైన సంస్థను తమకు తాముగా వదలుకోవడమనేది విచిత్రంకాక ఏమవుతుంది? అసాధారణమైన ఈ పనిని రాపూరు ఎల్.ఎం.బి. అధ్యక్షుడు శ్రీ అమరా శివరామయ్య, ఆయనకు సంబంధించిన డైరెక్టర్లు చేశారు; రాజీనామా గోళిపారేశారు.

వీళ్ళు ఈ విధంగా ఎందుకు వదలుకున్నారు అంటే, సరిగా తెలియడంలేదు. తెలుసుకోడానికి వీలుకలగలేదు. కొందరు చెప్పడం-శాసనసభ్యుడు శ్రీ వెంకటరత్నం

### పల్లెలు

నాయుడు వర్గంవారు శివరామయ్యను అవిశ్వాస తీర్మానంతో బెదరించారని; దాంతో ఆయన రాజీనామా ఇచ్చేశాడని అంటారు. కాని ఈ కారణాన్ని మేము నమ్మలేము. కేవలం బెదరింపులకు జడిసేవాళ్ళున్నారని మేమనుకోము. ఎన్నికలలో హోరాహోరా పోరాటానికి వెనుదీయనివారు, అవిశ్వాసం తెస్తారంటే నే అదిరిపోతారని మేము భావించలేము. అంతేదో బ్రబలమైన కారణం వుండివుంటుంది. రాజీనామా యిచ్చిన శ్రీ శివరామయ్య అసంతృప్తి యుడు అందువల్ల బెదరింపుకు రాజీనామా చేశాడనుకోడానికి అస్కారమేలేదు. వారి అభిష్టానసారం రాజీనామా చేసి వుంటే వుండవచ్చు!

అది రాజకీయం. భూమి తనఖాబ్యాంకి అంటే రాజకీయ వాదులకేకాదు, ప్రజలకు కూడా వుపయోగపడే సంస్థ; అత్యంతంగా వుపయోగపడే సంస్థ శివరామయ్య వాళ్ళ రాజీనామా యిచ్చి రెండు మాసాలు దాటిందట. అప్పటినుండి బ్యాంకి కార్యకలాపాలు బంద్ అయిపొయ్యాయి. స్పెషల్ ఆఫీసర్నయినా వెయ్యలేదు; కొత్తగా ఎన్నికలయినా జరపలేదు; ప్రజలేమో తిరిగిపోతున్నారు. దిక్కు దివాణం లేకుండా పోయింది.

ఇంత కాలాన్నుండి బ్యాంకికి పాలకవర్గం లేకుంటే, తనఖాబ్యాంకుల సహకారశాఖ ఏమి చేస్తున్నదో, కలెక్టరుగారు ఏమి చేస్తున్నారో అర్థంకావడంలేదు. బ్యాంకు పాలకవర్గాన్ని సూపర్‌సీడ్ చెయ్యడమే, ఏ చర్యా తీసుకోడానికి లేదంటారు. అది సూపర్‌సీడ్ చెయ్యడంకాని, మరొకటికాని; ఏదైనా వెంటనే జరగడం

—కొనవ 11 వ పేజీలో

### మేకప్ మర్మయోగి చంద్రశేఖరం



బహుముఖ వేషధారి, మేకప్‌మర్మయోగి మన చంద్రశేఖరం గత 22 తేదినుండి 28 వరకు హైదరాబాదు కళాభవన్‌లో తన నాటకరంగసాధన, వివిధ వేషధారణల చిత్రప్రదర్శన యేర్పాటుచేశాడు 28 తేది రవీంద్రభారతిలో చంద్రశేఖరంను నటరాజ సాంస్కృతిక కళాసమితి ఘనంగా సన్మానించింది ఆ సందర్భంలో తీసిన చిత్రం యిది. ఇందులో కుడినుండి వరుసగా-ఇన్‌కంటాక్సు కమిషనర్ శ్రీ ఆర్. వి. వర్మ, కళాసమితి అధ్యక్షుడు శ్రీ కె. ఆర్. పరమహంస, శ్రీ నార్ల వెంకటేశ్వరరావు, శ్రీ తెన్నేటి విశ్వనాథం, సావనీరు విడుదలచేసి, చంద్రశేఖరంను సన్మానించిన ఆర్థికమంత్రి శ్రీ అనగాని భగవంతరావు, శ్రీ చంద్రశేఖరం, శ్రీ పోతు హరి సాంబశివరావు, శ్రీ కొత్తపల్లి సుబ్రహ్మణ్యం,

# మాటకచేరి

* గోపి *

### ★ సమ్మె చేయండి, కాలేజిలకు వెళ్లండి!
### ★★ లోకల్ లైబ్రరీలో చిత్రకళాప్రదర్శన

నెల దాటింది– విధిలేక్కుండి రెక్క విద్యాలయాలనాగాల సమస్త విద్యా సంస్థలూ మూతలుపడి! ఈ ముసనవృష ముళ్ళకిర్రు అందులకు ముచ్చుతెస్తుందో లేదో అటుంచండికాని ఈ సంవత్సరం చదువులనుమాత్రం భ్రష్టుపట్టిస్తూంది. ఇదెప్పుడు పరిష్కారమౌతుందో, ఎలా పరిష్కారమౌతుందో మనల్ని ఏకచ్ఛత్రాధిపత్యంతో పాలిస్తున్న ప్రభువులకు కాదుగదా, వాళ్ళను పుట్టించిన దేవుళ్ళకుకూడా అంతుచిక్కడంలేదు ఈ సమస్య సామరస్యంగా పరిష్కరించబడి, ముళ్ళీ బళ్లు తెరిచి, చదువులు సాఫీగాసాగి, పోర్షన్లు సకాలంలో పూర్తిచేయబడి, పరీక్షలు సక్రమంగా నిర్వహించబడి, ఫలితాలు ప్రకటించబడి- ఈ సంవత్సరం చదువులు గట్టెక్కుతాయా అనే అనుమానం, ఆందోళన అందరిలోనూ వుంది.

వ్యతిరేకమూ యిదే దరువు! పోయిన సంవత్సరం తెలంగాణా విద్యార్థుల ఉత్తమ్యానికి చదువులు నష్టపరచుకొన్నారు; ఈసారి అది ఆంధ్ర విద్యార్థుల వంతు అయింది. మన విద్యార్థుల చదువులు తగలబెట్టడానికా అన్నట్టు మహామహత వహించిన ప్రభుత్వం యేదో ఒక సమస్య తెచ్చి నెత్తిన పెడుతుంది దాంతో సమ్మెలు గిమ్మెలు ప్రారంభం, నిరవధికంగా కాలేజిలు మూసివేయడం!

ఈ పౌర్వ్యదేశంలో ఏ సమస్య పరిష్కారం కావాలన్నా విద్యార్థులే దిక్కు! వాళ్ళు చదువులు త్యాగంచేసి, ప్రాణాలకు తెగించి పోరాడితే ఆ త్యాగఫలితాన్ని మన నాయకవరేణ్యులు దర్జాగా అల్వాగా జారుకొంటారు. విద్యార్థుల ఆందోళన చేసినంత కాలం కిమ్మనకుండా, ఏ పూట అంతే ఏమౌతుందో, ఎవరితెరిస్తే తమ పదవికి ఏముప్పు వస్తుందోనని పలక్కుండావుండి అంతా పూర్తయినతర్వాత అవంతా తమ ఘనతేనన్నట్టు డోలుపేసి గద్దెలెక్కే ఈ పతికిమాలిన కట్టునుచూస్తే ఒళ్ళు మండకుండా వుంటుందా చెప్పండి?

ఈ ముల్కీ సమస్యనే తీసుకోండి; రాష్ట్రంలో యింతమంది శాసనసభ్యులు, అలంకారప్రాయంగా శాసన సభ్యత్వాన్ని కల్గివున్న 'వాసనసభ్యులు' వున్నారుకదా; ఎంతమంది ధైర్యంగా, కుండబద్దలుకొట్టినట్టు తమ అభిప్రాయాలు వ్యక్తిస్తున్నారు? అధికారంలో వున్నవారి అడుగులకు మడుగులొత్తే 'దాసోహం రాజకీయాలు' మన నాయకుల రక్తంలో జీర్ణించుకపోయి, తమవ్యక్తిత్వాన్ని చంపుకొని, తమ ప్రాతినిధ్య బాధ్యతను వంచించుకొని ప్రవర్తిస్తున్నారు ప్రజల అభిప్రాయాలకు

—కొనవ 11 వ పేజీలో

### ఒంగోలువార్తలు....
# ఆంధ్రసేన ఆవిర్భవించింది-ప్రత్యేకరాష్ట్రం కోరుతుంది!


ఆంధ్రసేన

ఒంగోలులో 'ఆంధ్రసేన' అవతరించింది. రాజకీయ పార్టీలకు అతీతంగా, ఆంధ్రుల హక్కులను పరిరక్షించడానికే ఈ సేన ఆవిర్భవించిందని ప్రధాన కార్యకర్తలు కె. అంకబాబు, జానకిరామ్ వివరించారు. కె. అంకబాబును అధ్యక్షుడుగా ఎన్నుకున్నారు పెద్దఊరేగింపు జరిపారు. కొండమీద దేవాలయంవద్ద జరిగిన బహిరంగ సభలో జానకిరామ్ వగైరాలు ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పడ్డమే ఈ సమస్యకు పరిష్కారమన్నారు

మంగళగిరి సమితిరాజు గుజ్జుల గంగాధరరెడ్డి ఆంధ్రుల దబ్బుతో తెలంగాణా వారు అభివృద్ధి సాధించుకొంటున్నారు; ఇది అన్యాయం; దీనికి వేరుపడడమే మార్గాంతరం అన్నాడు. గుంటూరు శాసనసభ్యుడు ఎస్. వెంకటరత్నం రాష్ట్రం యింత గందరగోళంగా వున్నా కాంగ్రెసు శాసనసభ్యులు నిమ్మకు నీరెత్తినట్టుండడం శోచనీయమంటూ, ఆంధ్ర తెలంగాణాల మధ్య ఇక రాజీ కుదరడం అసంభవం, గౌరవంగా విడిపోవడమే ఉత్తమం-అన్నాడు

గూడూరు శాసనసభ్యుడు నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి రాగానే కొందరు కాలేజి విద్యార్థులు వేర్పాటు ధోరణికి వ్యతిరేకంగా నినాదాలివ్వడం మొదలుపెట్టారు. పోలీసుల జోక్యంతో గొడవకు సద్దుమణిగిన తర్వాత శ్రీనివాసులురెడ్డి ప్రత్యేక ఆంధ్ర అనివార్యమంటూ, తెలంగాణా వారికి

—కొనవ 11 వ పేజీలో

# జనవాణి

(2వ పేజీకొరవ)

అధిక జనాభాగల నగరమే అయినా ఈ విషయంలో విస్మరించబడింది ముఖ్య సమస్యలతో సతమతమౌతున్న ఈ సమయంలో ఇది అనవసరమైన విషయమని కొట్టిపారేస్తారేమోగాని ప్రజలకు వసన మైన నికరమైన ధరలకు వస్తువులు అందచేసే అవసరం ఎప్పుడూ వుంటుంది. ఈ విషయంలో పెద్దలు తగు శ్రద్ధ వహిస్తారని ఆశిస్తాం.

నెల్లూరు —బి.వి.ఎస్.కె. మూర్తి

▲

## కొత్త సెక్రటరీ పాటిస్తారా?

10-11-72 'జమీన్‌రైతు'లో 'మాట కచేరి'లో ప్రస్తావించబడిన బి. వి. బి. ఇడి అసిస్టెంట్ నియామకం తిరుతెన్నులు వాస్తవానికి ఎంతో సిగ్గకరంగా వున్నాయి సినిమా టికెట్లకైనా ఒక వరుసక్రమం వుంటుంది కాని, బి. వి. టీచర్ల నియామకంలో అదీ వుండదనేది హాస్యాస్పదం అన్న మాట వాస్తవం: అక్షరాలా. ఇంత స్పష్టంగా మీరు విమర్శించిన దాన్ని బి. వి. క్రొత్త సెక్రటరీ ఎంతవరకు అర్థంచేసుకొని పాటిస్తారో వేచి చూడాలి. రేపు 18 తేదీ జరగబోయే ఇంటర్వ్యూల్లో ఏండ్ల తరబడి నిరుద్యోగంలో కుమిలిపోతున్న పట్టభద్రులెందరు నిష్పక్షపాతంగా ఉద్ధరింపబడ్తారో చూద్దాం!

నెల్లూరు —ఎన్. అంజయ్య ఎం. ఏ.

▲

## చక్కెర పంపకం—అంతా అయోమయం!

చక్కెర పంపకం విధానం అయోమయంగా వుంది. ఒకసారి పూర్తికోటా అంటారు, మరొక నెలలో సగం కోటా అంటారు, ఇంకో నెలలో ముప్పాతిక కోటా అంటారు అంతా అయోమయంగావుంది! ఈ మధ్య కార్డుల 'వెరిఫికేషన్' జరిపారు. వెరిఫికేషన్‌కి వచ్చినవారు కొద్దిమంది; తనిఖీ చేయవలసిన ప్రాంతం ఎక్కువ అవటాన, వారు వస్తారని అందరూ అన్ని వేళలా యిండ్లలో కాచుకొని వుండలేరు కదా! పనిపాటలకు వెళ్ళివుండవచ్చు; అవసరమైన పనుల మీదనో, బంధువులను చూడ్డానికో పోయివుండొచ్చు. అంతమాత్రాన్నే, తనిఖీకి వచ్చినప్పుడు యింట్లో కనిపించక పోయినంత మాత్రాన్నే వారు అసలే లేరనడం అనుచితంగావుంది వెరిఫికేషన్ సక్రమంగా జరగలేదు. అన్యాయంగా ఎన్నో కార్డులు తొలగించబడ్డాయి తాలూకాఫీసుకు వెళ్ళి విషయం చెప్పకొంటే, కార్డు కోసం అర్జీ పెట్టుకొంటే—మేము పరిశీలన చేసిన తర్వాత కొత్త కార్డులిస్తామన్నారు అంతవరకూ అతీగతీ లేదు. కార్డు ఉన్న వారికికూడా దీపావళి, రంజాన్ పండగ కోటాల్లో కనీసం 10 శాతంకూడా అందివుండదేమో! అదే మామూలు డీలర్ల కిచ్చివుంటే అందరికీ అందివుండేది కలెక్టరు ఈ యిబ్బందులు తొలగిస్తారని ఆశిస్తున్నాను.

నెల్లూరు —టి. రమణయ్య

▲

## ప్రతిగ్రామానికి ఒక టెలిఫోను

తంతి తపాలా శాఖవారు ప్రతిబ్రాంచ్ పోస్టాఫీసుకు ఒక ప్రజా టెలిఫోన్ ఆఫీసు (పబ్లిక్ కాల్ ఆఫీసు) పెట్టబోతున్నామని ప్రకటిస్తూ దక్షిణాది రాష్ట్రాలైన కేరళలో 8.98 శాతం, మైసూరులో 2.58 శాతం, తమిళనాడుకు 1.54శాతం, ఆం.ప్ర.లో 1.28 శాతం గ్రామాలకు పబ్లిక్‌కాల్ ఆఫీసులు పెట్టామన్నారు అందులో మన ఆంధ్రప్రదేశ్ వెనుకబడి వుండటం గమనార్హం.

కలకత్తాలో డిసెంబరు నెలాఖరు చేయబడిన టెలిఫోన్లు 25 వేలదాకా వున్నాయని కేంద్రమంత్రి బహుగుణ అన్నారు. వృథా టెలిఫోన్ ఎక్స్ఛేంజ్‌లోను టెక్‌రైన్సు చూచి, ప్రజాటెలిఫోన్ ఆఫీసులు కావల్సినవారు ఈ సదుపాయాలన్నింటిని సద్వినియోగం చేసుకోవాలి. సమితి అధ్యక్షులు శ్రద్ధవహిస్తే పబ్లిక్‌కాల్ ఆఫీసులు పల్లెలకు అందుబాటవుతాయి

చంద్రగిరి —సి. కేశవయ్యనాయుడు

▲

## విచిత్రబంధం—శోచనీయం!

వ్యక్తిగత ద్వేషాలతో కూడిన చిత్ర విమర్శలు 'జమీన్‌రైతు' లాంటి పత్రికలో రావటం శోచనీయం. 'విచిత్రబంధం'పై గ్రిద్దలూరు గోపాలరావు సమీక్ష చూచిన తర్వాత ఆయన చిత్రాన్నిగాని, నవలను గాని దృష్టిలో వుంచుకోక, కేవలం దర్శకుణ్ణి దృష్టిలో వుంచుకొని మాత్రమే విమర్శ చేసినట్టు అనిపించింది. ఆదుర్తి సుబ్బారావు చిత్రాల్లో ఒకటిరెండు అపజయం పొందినా ఆయన ఆయన ప్రతిభకు ప్రబలనిదర్శనాలనదగిన చిత్రాలెన్నో వున్నాయి. సమీక్షించాల్సింది వ్యక్తిగతంగాకాదు; చిత్రంలో లోటు పాట్లను మాత్రమే!

—జి. వీరాస్వామినాయుడు

తలమంచి ఎం. కామ్.

▲

## తీరని అన్యాయమే!

'ఒరేత' చదివాను; 'విచిత్రబంధం' చూచాను. నిజంగా నవలకు తీరని అన్యాయమే జరిగింది. గత రెండు వారాలుగా ఈ శీర్షికలో ఆ చర్చ సాగిస్తున్న పాఠకులుకూడా నవలకు అన్యాయం జరిగిందన్న గోపాలరావు విమర్శను అంగీకరించారు. మంచి నవలను నాశనం చేసిన ఆదుర్తి గొప్పదర్శకుడెలా అవుతాడో అర్థంకావటంలేదు. దర్శకుడుగా ఆయన్ను విమర్శించటం వ్యక్తిగత విమర్శ ఎందుకవుతుంది? ఒకనాటి గొప్ప దర్శకుడు ఈనాడు ఒకచెత్తచిత్రం తీస్తే అతన్ని విమర్శించకూడదా? ఈ వ్యక్తిపూజ వల్లనే మన చిత్రాలు ఇంత అధోగతి పాలౌతున్నాయి. సద్విమర్శలను, అభిమాన దురభిమానాలకు అతీతమైన విమర్శలను సహించలేక పోతున్నే చిత్ర పరిశ్రమకు ఈ దుర్గతి

బాక్సాఫీసు హిట్ అయిన చిత్రాలన్నీ తీసిన గొప్పవారనటం సరికాదు ధనార్జనకు కళాత్మక విలువలకు చాలా తేడా వుంటుంది. నిశిత విమర్శలు రానిదే మన దర్శకులు తప్పులు దిద్దుకోరు. అభిమానుల వల్ల, వ్యక్తిపూజ వల్ల దర్శకులకు నష్టమే కాని లాభంలేదు. విమర్శనారంగంలో విప్లవం రావాలి. సద్విమర్శలను సహృదయంతో అర్థంచేసుకొనే సహనం పాఠకుల్లోనూ రావాలి; విమర్శింపబడినవారిలోనూ కలగాలి.

గూడూరు —వై. లక్ష్మణమూర్తి బి. ఏ.

('విచిత్రబంధం' చిత్రసమీక్షపై చర్చ యింతటితో ముగిస్తున్నాము —సం)

---

# శివారెడ్డి పద్యాలు

### జిల్లా కేంద్ర గ్రంథాలయ వారోత్సవాలు

ఎగ్గిలివసు

ఎగ్గిలివసు చెల్లి యెంపాన జూసొచ్చ
వేంకొలదిబుక్స్ పోటబట్ట
కాకనిల ఎన్ని కాటాకుగ్రంథాలు
పొయ్యిమూతు దాచ్చు పోతెరాను.

అనమోరి కోశలమ్మాయి యెనరైంది

పేరు మారిపోయిన పెద్దబెజ్జ
గ్రంథాలయమున లో, చెదిరాయి వేళలు
పెట్టి పూసుకోర, వస్తువ్రయం!

పిత చెప్పినారా, ఎవరుఇంపి దారా
క్రిందపైన గూడ సందులేదు
రమ్య ఎగ్రదళము రంగురంగుల ప్రోలా
తెలగట్టినారు బిరంగాట్ట!

సన్మానము

పట్టికొద్ది నన్ను పైకిల పిండారు
మైకుపెట్టినారు, నాకు నోటి
మాటరాల, జ్వరము మొదలాపగానింది,
కొట్టికొచ్చు యిట్లా క్రొత్తకాకం!

కవికి శ్రావ్యమైన కంఠమ్ము ముఖ్యమ్ము
పద్యాల్లి నాకు పట్టెటూరి
కవికి పూర్వజన్మకర్మ యీదెంతింటి
దేవుడీ, పెద్ద దెబ్బతట్టు!

అవనువదన జాడి ఆహ్వానమంపించి
సత్కరించినావు సభ్యులగ్గ
కవిని నన్ను, కేంద్ర గ్రంథాలయమ నీకు
అతవదనవ కొంత అవ్వార్థ!

నెహ్రూ ప్రశస్తి

భిక్షపెట్టినాడు కోటి కొలరన్ప.
మట్టుపెట్టినాడు మతము కుమ
కట్టిపెట్టినాడు కాంగ్రేసు రాజ్యాన్ని
జాతి యుదపడింది అవ్వాసనకు.

దాసినాడు భోగభాగ్యాలు, రెంపాల
దాసినాడు, తోకగోపి దొరల
సాగనంపినాడు సామాన్యుడానెహ్రూ
వంఛితుండు వస్తు ప్రైమినిష్టు!

జాతిపిత గాంధి యిబ్బొట జనమందె,
వంశితుడు నెహ్రూ శిరమ్ము పొలుదావె,
బుద్ధదేవుండు నీవద్ద బోధగరచె
భరతజనయిత్రి నీదైన భాగ్యమేమొ!

---

ఆర్యా, తే 17-11-72 ది శుక్రవారం మధ్యాహ్నము
గం. 1-30 మొదలు గం. 2-00 ల లోగా కుంభలగ్నమందు

# అరుణా ఫైనాన్స్ కార్పొరేషన్

Tel : 80 P. P.

అను నూతనవ్యాపార సంస్థను నెల్లూరు స్టోన్‌హౌస్‌పేటలో ప్రారంభించితిమి.
తామెల్లరు ప్రోత్సహించ ప్రార్థన.

భాగస్థులు

1. యిన్నమూరి శ్రీరాములుశెట్టి
2. పాదర్తి ముత్యాలుశెట్టి
3. చలువాది బాలయ్యశెట్టి
4. పెలంపల్లి కృష్ణయ్య
5. చలువాది సూర్యప్రకాశరావు
6. కనిశెట్టి రాధాకృష్ణయ్య
7. పేటేటి మల్లికార్జునరావు
8. చిన్ని పోలయ్య
9. శింగంశెట్టి పెరుమాళ్ళుశెట్టి
10. చెరువు ప్రభావతి

మాంసాహార భోజనశాలగా
"అజంత" ప్రారంభోత్సవ శుభసమయంలో

**మా శుభాభినందనలు**

బి. కొండారెడ్డి

## 'నిర్మల' వక్కపొడి

ట్రంకురోడ్డు :: నెల్లూరు
ఫోను : 795, 796

---

Our Heartfull Good Wishes to:

**AJANTA**

## CITY DRESS HOME

Trunk Road
**NELLORE**
**Phone : 444**

---

మాంసాహార భోజనశాలగా
22 తేది ప్రారంభోత్సవం జరుపుకోబోతున్న

**"అజంత" కు**
**మా హార్దికాభినందనలు**

## కోమల విలాస్

(శాకాహార భోజన విభాగం)
ట్రంకురోడ్డు - నెల్లూరు
ఫోను : 105

---

22 తేది మాకొక తమ్ముడు పుట్టబోతున్నాడు
ఆ తమ్ముడిపేరు

## అజంత

అతడి భవిష్యత్తు ఉజ్వలంగా వుండాలని.
అతడు ఉన్నతంగా వృద్ధికావాలని ఆశిస్తూ

**శుభాశీస్సులు**
అందజేస్తున్నాము

**హోటల్ మంజు అప్సర**
జొన్నలగడ్డవారివీధి - నెల్లూరు
ఫోను : 522

---

Our Felicitations to

**AJANTA**

R. N. NAIDU,

United Enterprises,
COCA-COLA
Distributor,
R. R. St. NELLORE.
**Phone ; 984**

---

**'అజంత'కు మా అభినందనలు**

ఎం. ఎస్. సూర్యనారాయణ
మేనేజింగ్ పార్ట్నర్

★ ★ ★

**చంద్రభవన్ డీలక్స్ లాడ్జ్**
స్వతంత్రపార్కు సమీపం – నెల్లూరు

ఫోను : 618

---

# హోటల్ అజంతకు స్వాగతం!

---

**'అజంత' కు**

**మా సౌహార్ద శుభాకాంక్షలు**

సి. చెంచురెడ్డి
ప్రెసిడెంటు

**నెల్లూరు హోటల్ ఓనర్స్ అసోసియేషన్**
నెల్లూరు

( ఫోను : 13 )

---

Good Wishes to

**AJANTA**

**K. SUBBARAMAIAH**

**SRI LAKSHMI AGENCIES,**

WINE MERCHANTS,
Trunk Road, Nellore.
**Phone : 722**

---

**'అజంత' కు హార్దాభినందనలు**

★ ★ ★

**పూర్ణ లాడ్జింగ్ & బోర్డింగ్**
**ఆర్. ఆర్. స్ట్రీట్ : నెల్లూరు**

ఫోన్ : 294

---

## 'అజంత'కు

స్వాగతం-

సుస్వాగతం!

**ద్వారక బ్రాంది షాపు**
ట్రంకురోడ్డు–నెల్లూరు

ఫోను : 1122

---

'అజంతా' ప్రారంభోత్సవ

సంతోష సమయంలో

మా శుభాకాంక్షలు

**హోటల్**
**న్యూ బాలకృష్ణ**

(High Class Vegetarian Hotel)
ట్రంకురోడ్డు – నెల్లూరు.

ఫోను : 594.

---

Heart felt Felicitations to:

AJANTA

Y. SREEHARI RAO.

**RAVIRAJ BRANDY SHOP**

(Whole sale & Retail)

TRUNK ROAD - NELLORE.
Phone: 656.

Edited, Printed and Published by N. Sree Ramamurthy, at the Zamin Ryot Press, 170, Tipparajuvari Street, Nellore (A. P.)